# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.<u>02.09.2025.</u>**

## <u>సెల్ ఫోన్ దొంగతనం కేసులో నిందితునికి ఏడు నెలల జైలు శిక్ష మరియు 1500 రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం వారు.</u>

సూర్యాపేట పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాదికి వాచ్మెన్ గా పని చేస్తున్నట్లు ఈ క్రమంలో ది.**<u>20.05.2024</u>** తేదీన రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన చేతిలో రాయిని చూపించి చంపుతాను అని బెదిరించి తన జేబులో ఉన్న సెల్ ఫోన్ లాక్కొనిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యా రావు పేట పోలీసు వారు క్రైమ్ నెంబర్ **<u>134/ 2024</u>** U/s 386 IPC గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

అప్పటి ఏ.ఎస్.ఐ పరమేశ్వర రావు గారు ధర్యాప్తు చేసి ది **<u>22.05.2024</u>** తేదీన నిందితుడైన విజయవాడ చుట్టుగుంట ఏరియాకు చెందిన ఉప్పు దుర్గారావు (20సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

**విచారణ అనంతరం నిందితుడైన విజయవాడ చుట్టుగుంట ఏరియాకు చెందిన ఉప్పు దుర్గారావు (20సం) పై నేరం ఋజువైనందున ది.<u>02.09.2025</u> వ తేదీన ఫస్ట్ అడిషనల్ జ్యూడిషియాల్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీమతి గండికోట దేవిక గారు నిందితుడుకి ఏడు నెలల జైలు శిక్ష మరియు 1500 వందల రూపాయలు జరిమాన విధించడం జరిగింది.**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ **శ్రీ బి గంగాధర్ గారు**, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు ఎస్.ఆర్.పేట ఇన్స్పెక్టర్ శ్రీ ఆలీ గారు గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 05 మంది సాక్షులను విచారించడం జరిగింది.

* * *